


# నవభూమి హైదరాబాద్

22 ఏప్రిల్,2025 మంగళవారం | పేజీలు:6

www.epaper.navabhoomi.in




## ప్రజా సమస్యలే పరిష్కార ధ్యేయంగా పని చేయాలి

- పీఏసీ చైర్మన్ ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

**కూకట్‌పల్లి, ఏప్రిల్ 21, (నవభూమి ప్రతినిధి ) :** ప్రజా సమస్యలే పరిష్కార ధ్యేయంగా పనిచేయాలని పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అధికారులకు సూచించారు. సోమవారం వివేకానంద నగర్ లోని పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ కార్యాలయంలో కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని ఆల్విన్ కాలనీ, హైదర్ నగర్, వివేకానంద నగర్, కూకట్ పల్లి (పార్ట్) డివిజన్ల లో నెలకొన్న పలు సమస్యలు, చేపట్టవల్సిన పలు అభివృద్ధి పనుల పై కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం, అన్ని విభాగాల అధికారులు కలిసి సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్రజలకు ఎల్లవేళలలో అందుబాటులో ఉండాలన్నారు. మీ దృష్టికి ప్రజల నుండి వచ్చిన ప్రజా సమస్యల పై స్పందించే అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రజావసరాల దృష్ట్యా కాలనీ లలో నెలకొన్న రోడ్ల సమస్యలను ప్రథమ ప్రాధాన్యత గా పరిగణలోకి తీసుకోని త్వరిత గతిన పరిష్కారం అయ్యేలా కృషి చేయాలన్నారు. పెండింగ్ రోడ్ల పనులు త్వరితగతిన పూర్తి చేసి అవసరం ఉన్న చోట కొత్త ప్రతిపాదనలు తీసుకోవాలన్నారు. మంజూరైన అభివృద్ధి పనులకు త్వరలోనే శంకుస్థాపన చేయాలని, శంకుస్థాపన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు తెలియచేసారు.రాబోయే వర్షాకాలం లోపు నాలల పూడికతీత పనులు వేగవంతం చేయాలని, వర్షాకాలంలోపు నాలలలో పేరుకుపోయిన చెత్త చెదారం ను తొలగించి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూడలని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడలని, ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాకాలంలో వచ్చే లోపు అన్ని పనులు పూర్తి చేసుకోవాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలన్నారు.అవసరమున్న చోట యుద్ధప్రాతిపదికన రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని అధికారులకు తెలియచేసారు. కాలనీలలో అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల ను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు తెలియచేశారు. ప్రజలకు ఎల్లవేళలలో అందుబాటులో ఉండి,క్షేత్ర స్థాయిలో ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా పని చేయాలన్నారు. అన్ని కాలనీ లను సమగ్ర అభివృద్దే ధ్యేయంగా పని చేయాలన్నారు. కాలనీ లలో చేపడుతున్న పనులలో వేగం పెంచాలని,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఈఈ గోవర్ధన్ గౌడ్, డీఈ రమేష్, డీఈ నిఖిల్, ఎఈ రాజీవ్, ఎఈ శ్రావణి, ఎఈ సాయి ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్‌కు రాహుల్ గాంధీ లేఖ



**మేడ్చల్ - ఏప్రిల్ 21:(నవభూమి బ్యూరో)** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ఇవాళ(సోమవారం) లేఖ రాశారు. తెలంగాణలో వేముల రోహిత్ చట్టాన్ని అమలు చేయాలని రాహుల్ గాంధీ లేఖలో కోరారు. అయితే రోహిత్ చట్టంపై భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి స్పందించారు. రాహుల్ గాంధీ ఏం ఆలోచించినా ప్రజల కోసమే ఆలోచిస్తారని అన్నారు. రోహిత్ చట్టం తేవాలని రాహుల్ గాంధీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారని తెలిపారు. రోహిత్ చట్టంపై సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకుంటారని అన్నారు. గాంధీభవన్‌లో సోమవారం నాడు ఎంపీ చామల కిరణ్ మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ చేసిన తప్పులకు రజతోత్సవ సభలో తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. కేసీఆర్ పిట్టల దొర, కేటీఆర్ తుపాకీ రాముడని ఎద్దేవా చేశారు. ప్రజల నుంచి దోచుకున్న డబ్బులతో రజతోత్సవ సభ నిర్వహిస్తున్నారని తెలిపారు. రజతోత్సవాలు బీఆర్ఎస్ పార్టీకా, టీఆర్ఎస్ పార్టీకా అని ప్రశ్నించారు. రజతోత్సవ బ్యానర్‌లో బీఆర్ఎస్ అని ఉంటుందా.. టీఆర్ఎస్ అని ఉంటుందా అని నిలదీశారు. కేటీఆర్ మళ్లీ చంద్రబాబు, రాజశేఖర్ రెడ్డిలను స్మరించుకున్నారని అన్నారు. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావలసిన అవసరం ఏముందని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు.

కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అయ్యి చేసేదేముందని ప్రశ్నల వర్షం ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కురిపించారు. తుపాకీ రాముడు కేటీఆర్ బాధ ఏంటో అర్థం కావడం లేదన్నారు. భారీ డైలాగులు కొట్టి కేసీఆర్ అధికారంలోకి వచ్చారని అన్నారు. కళ్లముందు జరిగిన చరిత్రను కేటీఆర్ వక్రీకరిస్తున్నారని ఆరోపించారు. గాంధీ, నెల్సన్ మండేలా లాగా కేసీఆర్ ఫీల్ అవుతున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ అధ్యక్ష పదవిపై కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. బీఆర్ఎస్ అధ్యక్ష పదవి బీసీలకు ఇవ్వనున్నట్లు సమాచారముందని అన్నారు. బీఆర్ఎస్ అధ్యక్షుడిగా బీసీ నేతకు అవకాశం ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నానని తెలిపారు. కాంగ్రెస్ కులగణన ఫలితమే బీఆర్ఎస్ పార్టీ బీసీని అధ్యక్షుడిగా నియమిస్తోందని కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

## రైతులకు ఉపయోగపడేందుకే భూభారతి చట్టం

- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి





**మేడ్చల్ - ఏప్రిల్ 21:(నవభూమి బ్యూరో)** భూభారతి చట్టం - 2025 పై అవగాహన కార్యక్రమం మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని ఓ ఫంక్షన్ హాల్లోనిర్వహించారు. కలెక్టర్ గౌతం స్వాగతోపన్యాసం చేశారు. ధరణిలోని సమస్యలను తొలగించాలనే రైతులకు ఉపయోగపడేలా ప్రజా ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకువచిందిన కలెక్టర్ గౌతం అన్నారు. ధరణి సమస్యలను, దాని వల్ల నష్టపోయిన వారికి మేలు చేయాలనే నదుద్దేశంతోభూాభారతిచట్టంతీనుకువచ్చాం అన్నారు.రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మా5పడుతూ గత ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ధరణి వల్ల రైతులు చాలా ఇబ్బందులు పడ్డారు. నాలుగు గోడల మధ్య నలుగురు కలిసి ధరణిని తీసుకొచ్చారు. రైతుల సమక్షంలో రైతులకు ఉపయోగ పడేలా ధరణి ని తీసుకువచ్చుంటే బాగుంటుండే అన్నారు. తీసుకొని సిఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాకా ధరణి ని బంగాళఖాతంలో వేయాలని భూ భారతి తీసుకువచ్చాం అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత ప్రజలు, రైతులు, ప్రతిపక్ష నాయకుల సూచనలు పాటిస్తూ భూ భారతి చట్టం తీసుకువచ్చాం అన్నారు. భూ భారతి చట్టం కోసం అసెంబ్లీలో బిల్లు పెడితే దానిని అడ్డుకునేందుకు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు రాధాంతాలు చేశారు. భూ భారతి చట్టం ను అడ్డుకొనేందుకు చాలా దుష్ప్రచారాలు చేశారు. ఏమైనా భూ సమస్యలు ఉంటే మీ వద్దకే అధికారులు వచ్చి న్యాయం చేస్తారు. రైతులు కోర్టుల చుట్టూ తిరగకుండా భూ భారతి చట్టంలో అధికారులు తప్పు చేస్తే బాధితులు అప్పీల్ చేసుకొనే అవకాశం ఉంది. భూమి రిజిస్ట్రేషన్ చేసుకుంటే తప్పకుండా మ్యాప్ లో ఆన్ లైన్ లో అప్లోడ్ చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో 10900 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయి. త్వరలో ప్రతి రెవెన్యూ గ్రామానికి రెవెన్యూ అధికారిని నియమించబోతున్నాం. ప్రజలు కోరుకునే చట్టాన్ని చేసుకున్నామన్నారు. రైతుల బాధలు, భూ స్వాముల బాధలు అధికారులు సక్రమంగా నడిపించాలని చెప్పారు. రెవెన్యూ అధికారులు తప్పు చేస్తే తప్పుకు శిక్ష కు కూడా ఈ చట్టంలో పెట్టం అన్నారు. ప్రభుత్వ స్థలాలను కబ్జా చేస్తే భూ భారతి లో అప్లోడ్ చేసే ఆప్షన్ కూడా ఉందన్నారు. రాష్ట్ర ప్రజల కోసం న్యాయం పరమైన వారికే ఈ భూ భారతి చట్టం తీసుకువచ్చాం అన్నారు. ఈ భూ భారతి అవగాహన కార్యక్రమంలో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కలెక్టర్ గౌతం, అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ వజ్రేష్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింలు యాదవ్, గ్రంథాలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ ఇంచార్జీ తహసిల్దార్ సునీల్ కుమార్, ఆర్ఐ కుమార్, పూడూరు సొసైటి చైర్మన్ సుధాకర్ రెడ్డి, మేడ్చల్ సొసైటి చైర్మన్ రణదీప్ రెడ్డి, డబిల్ పూర్ సొసైటి చైర్మన్ సురేష్ రెడ్డి, మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమణారెడ్డి, మేడ్చల్ మున్సిపల్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు

## పట్నం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనకి చేసిన సీపీ సుధీర్ బాబు

- రికార్డుల పరిశీలన, సీసీ కెమెరాల నిర్వహణపై ఆరా



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 21 (నవభూమి ప్రతినిధి):** శాంతి భద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు పోలీసులకు సూచించారు. ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ ను కమిషనర్ సుధీర్ బాబు సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా వివిధ పోలీసు స్టేషన్లలో అధికారులు, సిబ్బంది పనితీరు, సామాన్య ప్రజలకు అందిస్తున్న సేవలను ఏసీపీ కేపీవీ రాజుతో కలిసి సమీక్షించారు. స్టేషన్ పరిసరాలను పరిశీలించి, స్టేషన్ రికార్డులను పరిశీలించడంతో పాటు రిసెప్షన్, పెట్రోలింగ్ స్టాఫ్ వంటి పలు విభాగాల పనితీరు, సీసీటీవీల నిర్వహణ వంటి అంశాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా సీపీ సుధీర్ బాబు మాట్లాడుతూ.. సమస్యాత్మక ప్రాంతాల సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. మహిళా భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.


## ఆంధ్ర రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు అబిద్ మీర్జాకు ఘన సన్మానం చేసిన మువ్మారెడ్డి ప్రేమకుమార్



**కూకట్ పల్లి, ఏప్రిల్ 21, (నవభూమి ప్రతినిధి ) :** ఆంధ్ర రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులుగా నూతనంగా నియమితులైన జనసేన పార్టీ నాయకుడు అబిద్ మీర్జా, జనసేన పార్టీ పోలిట్ బ్యూరో మెంబర్ ఆరాం ఖాన్‌లు ఆదివారం సాయంత్రం కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ నివాసం వద్ద మర్యాదపూర్వకంగ కలిశారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ వారిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కార్యనిర్వాహక జనరల్ సెక్రటరీ మండలి దయాకర్, కూకట్ పల్లి నియోజకవర్గ నాయకులు కొల్లా శంకర్, ఎన్. నాగేంద్ర, వేముల మహేష్, కలిగినిడి ప్రసాద్, పోలే బోయిన శ్రీనివాస్, పసుపులేటి ప్రసాద్,అడబాల షణ్ముఖ, గడ్డం వీర, మండల రమేష్, చాంద్ భాష, మారుతి, పులగం సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వరస్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలి: ఎంపి ఈటల రాజేందర్





**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 21:(నవభూమి ప్రతినిధి)** ప్రగతి నగర్ పరిధిలో శ్రీ శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి వార్షికోత్సవంలో పాల్గొన్న మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ వారితోపాటు .మేడ్చల్ అర్బన్ జిల్లా ఇంచార్జ్ డాక్టర్ ఎస్ మల్లారెడ్డి, గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గిరి వర్ధన్ రెడ్డి కార్పొరేటర్ రాఘవేంద్రరావు ,మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మి , గర్గ శేఖర్ డాక్టర్ రాజు సత్య ఉమామహేశ్వర్ నాగేందర్ బిక్షపతి నరేందర్ సుమన్ మురళీకృష్ణ జగదీష్ మహేందర్ రెడ్డి తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు

## ఇల్లెందులో 23న ఆరోగ్య మహాసభలు

**కొత్తగూడెం ఏప్రిల్ 21 నవభూమి జిల్లా బ్యూరో:** ఈ నెల 23వ తేదీ బుధవారం ఇల్లందులో జరుగనున్న ప్రకృతి ఆరోగ్య మహాసభలను జయప్రదం చేయాల్సిందిగా, కొత్తగూడెం ప్రకృతి ఆశ్రమం కో-ఆర్డినేటర్ జి. సుగుణారావు సోమవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఇల్లందులోని ఐతా ఫంక్షన్ హాల్ (పాత బస్టాండ్ దగ్గిర) లో జరుగనున్నట్లు వెల్లడించారు. ప్రకృతి ఆశ్రమం వ్యవస్థాపకులు, ప్రకృతి కవి, కాళోజి అవార్డు గ్రహీత జయరాజు ప్రధాన వక్తగాబీ ఎమ్మెల్యే కోరం కనకయ్య ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారన్నారు. కొత్తగూడెం ప్రకృతి ఆశ్రమానికి అనుబంధంగా ఉన్న సిద్ధార్థ ఆరోగ్య కేంద్రం ఇల్లందు నిర్వాహకులు, ఆక్యుపంచర్ తెరపిస్ట్ హెచ్. ఆర్. లింగాల వెంకన్న అధ్యక్షతన జరుగునున్న ఈ ప్రకృతి ఆరోగ్య మహాసభలలో విశిష్ట, ఆత్మీయ అతిథులుగా ఇల్లందు డిఎస్పి చంద్రభాను,

# నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్‌లోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

■ **మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్**

**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 21:(నవభూమి ప్రతినిధి)** సమస్యల పరిష్కారంలో ఎప్పుడు ముందుంటానని సంబంధిత అధికారులతో మాట్లాడి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చిన మాల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేంద్ర ఈరోజు నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ శ్రీనివాస నగర్ కాలనీ శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థాన బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో భాగంగా నిజాంపేటకు వచ్చిన మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ ఈటెల రాజేందర్ నిజాంపేట్ లో ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల గురించి నిజంపేట బిజెపి అధ్యక్షులు బిక్షపతి యాదవ్, ఎంపీ ఈటెల రాజేందర్ కి వినతి పత్రం సమర్పించడం జరిగింది01. కార్పొరేషన్ లోని అర్హులైన లబ్ధిదారులకి డబుల్ బెడ్ రూమ్ లను అందించడం ఎంపీ నిధుల కింద బండారి లేఔట్ రోడ్ నెంబర్ 10%గూ% పార్క్ లో అదేవిధంగా రాజీవ్ గృహకల్ప ఇందిరమ్మ కలలో బోర్లు మంజూరు గురించి. ఆదర్శ కార్పోరేషన్ లో ప్రభుత్వ హాస్పటల్ లేక ప్రజలుఅనేకఇబ్బందులకుగురిఅవుతున్నారు వంద పడకల ఆస్పత్రి నీ ఏర్పాటు చేయడం కార్పొరేషన్ పరిధిలో ఎడ్యుకేషన్ హబ్ గా చెప్పుకుంటున్నా ఇక్కడి బడుగు బలహీన వర్గాల పిల్లలు చదువుకోవడానికి అవసరమైన గురుకుల పాఠశాలలో లేవు, గురుకుల పాఠశాలను ఏర్పాటు చేయాలి. ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడానికి చాలా సంవత్సరాల నుండి పరిష్కారానికి నోచుకోని నిజాంపేట ఎక్స్ రోడ్ నుండి బాచుపల్లి వరకు 100 రేడియల్ రోడ్డును ఏర్పాటు చేయాలి . డంపింగ్ యార్డ్ సమస్యకు పరిష్కారం . కార్పొరేషన్ పరిధి లోనికెమికల్పరిశ్రమలనుండివెలబడుతున్న విషయ వాయువుల నుండి ప్రజలు అనేక శ్వాసకోశ వ్యాధులకు గురి అవుతున్నారు అలాంటి పరిశ్రమలను గుర్తించి వాటిని ఇక్కడ నుండి వేరే చోటికి తరలించడానికి వెంటనే చర్యలు చేపట్టాలి. అత్యధిక ప్రభుత్వ భూమి ఉన్న బాచుపల్లి మండల పరిధిలోని వివిధ సర్వే నెంబర్ లోని ప్రభుత్వ భూములను కబ్జాలకు గురికాకుండా కాపాడి ప్రజా అవసరాలకు వినియోగించాలి. నిజాం తలాబ్ గా పేరుపొందిన బండారి లేఔట్



లోని తురుక చే రువు దాని సమీప కాలనీలైన బండారి లేఔట్, హిల్ కౌంటీ, రాజీవ్ గృహకల్ప ,జర్నలిస్ట్ కాలనీ లా నుండి డ్రైనేజీ కలవడం ద్వారా మురికి కూపంగా మారి దుర్గంధం వెలబడుతుంది ఈ చెరువులను మినీ ట్యాంక్ పండుగ తీర్చిదిద్ది చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలి అలాగే పాపయ్య కుంట ను సంరక్షించాలి 10. సెల్ఫ్ ఫండ్ స్కీం కింద దాదాపు ఒక్కొక్క అపార్ట్మెంట్ 10 లక్షలు వెచ్చించి మంచినీటి కనెక్షన్ తీసుకున్న సరిపడా నీళ్లు రాక ప్రజలు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారు అలాగే రాజీవ్ గృహకల్ప ఇందిరమ్మ కాలనీలలో మంచినీళ్లు రాక ఒక్కొక్క డ్రమ్ముకి 500 చెల్లిస్తున్నారు నిజాంపేటకు కేటాయించిన వాటర్ కెపాసిటీ నీ వెంటనే పెంచాలి సమస్యలను ఎంపీ దృష్టికి తీసుకెళ్లగా ఎంపీ సానుకూలంగా స్పందించి త్వరలోనే సంబంధిత అధికారులతో మాట్లాడి ప్రజలు ఎదుర్కొంటున్నపై సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించుకుందామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కన్వీనర్ మల్లారెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి గిరివర్ధన్ రెడ్డి , గాజులరామారం కార్పొరేటర్ శేషగిరి, బాచుపల్లి ,ప్రగతినగర్ అధ్యక్షులు నరేంద్ర చౌదరి, ప్రసాద్ రాజు , ఒకటో డివిజన్ మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మి,సీనియర్ నాయకురాలు శిల్పారెడ్డి, ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి దాసి నాగరాజు, సుమన్‌రావు, ఎంఆర్ఎస్ రాజుసచిన్, మాధవరావు, మదన్ గౌడ్, భూపాల్ ,స్థానిక బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# శ్రీ వాగ్దేవి సంస్కృత భారతి ఆధ్వర్యంలో ఘనంగా గో పూజలు





**మల్కాజిగిరి - నవభూమి ప్రతినిధి :** శ్రీ వాగ్దేవి సంస్కృత భారతి ఆధ్వర్యంలో బాసర క్షేత్రంలో శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయ సమీపములో శివయోగి నిర్మల అంబయ్య సిద్ధాంతి సిద్ధాశ్రమము(కోటి పార్థివలింగ స్తూప సహిత ద్వాదశ జ్యోతిర్లింగ మందిరము) మాసో త్సవం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమములు, అధ్యాత్మిక ధార్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు వైభవం గా జరిగినవి. ముందుగా దీపారాధన, కలశస్థాపన, పుణ్యాహవచనము ,లక్ష్మీ గణపతి, వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య, కోటి పార్థివ లింగ సహిత ద్వాదశ జ్యోతిర్లింగములకు మహా రుద్రాభిషేకము , కుంకుమార్చన ,గణపతి, నవగ్రహ ,రుద్ర ,సరస్వతి హెూమములు, భూదాన సంకల్ప పూజ, మరియు అన్నదానము ఘనంగా జరిగింది. సాంస్కృతిక కార్యక్రమములో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు గల ,హైదరాబాద్ వాస్తవ్యులు , సంస్కృత ఉపన్యాసకులు డా. రాముకు ఉత్తమ ఆధ్యాత్మిక సేవ పురస్కారం నాట్య గురువులు కరీంనగర్ వాస్తవ్యులు , సజ్జప్ప కూచిపూడి డ్యాన్స్ మ్యూజిక్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు , నాట్య గురువులు శ్రీ వి .రంగాచార్యులు , ఈశ్వర కూచిపూడి కళాక్షేత్రం వ్యవస్థాపక అధ్యక్షులు నాట్య గురువులు డా .శ్రీమతి దుర్గ రాజేశ్వరి , జోగులాంబ గద్వాల్ వాస్తవ్యులు శృతిలయ ఆర్ట్స్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ శెట్టి అమరేశ్ ,దివ్య నృత్యాలయ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ దివ్య లకు లిఉత్తమ సాంస్కృ తిక నాట్య సేవా పురస్కారములి శ్రీ వాగ్దేవి సంస్కృత భారతి వ్యవస్థాపక అధ్యక్షులు శివ శ్రీనిర్మల సంధ్య అంబికానాథ శర్మ దంపతులు అందజేసినారు. నాట్య గురువుల యొక్క శిష్యులు చక్కని నృత్యాభినయంతో కళా ప్రియులను కట్టి పాడేశారు.పదాలకు అనుగుణంగా అడుగులు వేస్తూ భావాలకు అద్దం పట్టేలా అభినయిస్తూ ప్రదర్శించిన నృత్యాంశములు అందరిని ఆకట్టుకున్నాయి.ఉత్తమ ఆధ్యాత్మిక భక్తి సేవ పురస్కార గ్రహీత డా రాము సభలో మాట్లాడుతూ బాసర సరస్వతి క్షేత్రములో ఈ పురస్కారం అందుకోవడము ఆనందముగా గర్వము గా ఉన్నదని బాసర సరస్వతి దేవాలయం సన్నిధిలో వ్యయ ప్రయాసలకు ఓర్చి ప్రతి నెల మాసోత్సవము సందర్భముగా ప్రత్యేక పూజ కార్యక్రమములు, సంగీత, సాహిత్య, నృత్య, ధార్మిక , ఆధ్యా త్మిక కార్యక్రమాలు నిర్వహించడం చాలా గొప్ప విషయమని మరియు, అన్నదానం ప్రాశస్త్యం గురించి వివరించారు. ఆశ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు శివశ్రీ నిర్మల అంబికానాథ శర్మ సభలో మాట్లాడుతూ బాసర సరస్వతి క్షేత్రము లో శివయోగి నిర్మల అంబయ్య సిద్ధాంతి సిద్ధాశ్రమ మాసోత్సవం ప్రతి నెలలో మూడవ ఆదివారము అనగా మే 18న భరత నాట్య, కూచిపుడి నాట్య ప్రదర్శనలు నిర్వహించనున్నామని ఆసక్తి గల నాట్య గురువులు 9948332032 ఈ నెల 26లోపు సంప్రదించి మీ సంస్థ పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. జగిత్యాల పట్టణ వాస్తవ్యులు ప్రముఖ వ్యాపారవేత్త చౌడారపు సత్యనారాయణ శ్రీమతి దంపతులు, రాయికల్ పట్టణ వాసులు వ్యాపార వేత్త సిద్ధంశెట్టి శ్రీనివాస్ కవిత దంపతులు, నిజామాబాదు వాస్తవ్యులు ప్రముఖవ్యాపారవేత్తలు కొమిరిశెట్టి నరసయ్య సువర్ణ దంపతులు, పార్సి చక్రపాణి అరుణ దంపతులు ,సీతారామారావు , సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు

## చలో వరంగల్ బిఆర్ఎస్ రజతోత్సవ వేడుకల వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించిన, బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్



**కుత్బుల్లాపూర్ – ఏప్రిల్ 21:(నవభూమి ప్రతినిధి):** బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఉద్యమ నాయకులు, జీడిమెట్ల డివిజన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా రూపొందించిన ఛలో వరంగల్" బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకల గోడ పత్రికను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... అడుగడు గునా వివక్షకు గురైన తెలంగాణ ప్రాంతాన్ని స్వరాష్ట్ర సాధనతో బంగారు మయంగా మార్చిన ఘనత బిఆర్ఎస్ అధినేత, పెద్దలు కేసీఆర్ గారికి, బిఆర్ఎస్ పార్టీకే దక్కుతుందన్నారు. అత్యంత ఘనంగా ఈనెల 27న వరంగల్ లో నిర్వహించే ఈ రజతోత్సవ వేడుకలకు జీడిమెట్ల డివిజన్ నుంచి భారీగా నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లేలా అందరూసమన్వయంతోపనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జీడిమెట్ల డివిజన్ సీనియర్ నాయకులు కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, గుమ్మడి మధుసూదన్ రాజు, నరేందర్ రెడ్డి, ఎల్లా గౌడ్, అనిల్, పులి మహేష్, నిజాంపేట్ కార్పొరేషన్ సీనియర్ నాయకులు, మాజీ డిప్యూటి మేయర్ ధనరాజ్ యాదవ్, సీనియర్ నాయకులు మురళీ యాదవ్, రవికాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వడ్డెర సంఘం కమ్యూనిటీ హాల్‌కి స్థలం కేటాయించాలి: వడ్డెర సంఘ నేత ఎల్ల స్వామి



**కుత్బుల్లాపూర్ – ఏప్రిల్ 21:(నవభూమి ప్రతినిధి):** బాచుపల్లి మండల పరిధిలో దాదాపు 2000 వడ్డెర కమ్యూనిటీ కుటుంబాలు గత 3దశాబ్దం కాలంగా నివాసం ఉంటూ రాళ్లు కొట్టుకొని బ్రతుకు వెళ్లదీస్తున్నారు, పేద మధ్యతరగతి ప్రజలు కావడం వల్ల కమ్యూనిటీ వాళ్ల శుభకార్యాలు కమ్యూనిటీ వాళ్లకి ట్రైనింగ్ చేయించడానికి గ్రంథాలయం ఏర్పాటు కోసం పది నుంచి 20 గుంటల ప్రభుత్వ స్థలం సర్వే నెంబర్ 186లోకేటాయించాలని ప్రజావాణి నందు డిస్టిక్ రెవెన్యూ అధికారికి మేమరండం ఇవ్వడం జరిగింది. బడుగు బలహీన వర్గాల కమ్యూనిటీ అయిన వడ్డెర సంఘానికి 10 నుంచి 20 గుంటల ప్రభుత్వ స్థలం కేటాయించడం వల్ల వడ్డెర కమ్యూనిటీ సంక్షేమానికి కమ్యూనిటీ హాల్ నిర్మాణం ఉపయోగపడుతుంది వడ్డెర సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్ల స్వామి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజు మధు భాస్కర్ శివ చంద్రశేఖర్ శేఖర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## ఐటిసి పిఎస్పీడీ హెచ్ఆర్ ఏఐటీయూసీ యూనియన్ మెమోరాండం

**బూర్గంపాడు ఏప్రిల్ 21 నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండల పరిధిలోగల సారపాక గ్రామంలో ఉన్న ఐటీసీ పిఎస్పీడీ పరిశ్రమలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల స్కిల్ మాట్రిక్స్ విషయమై ఐటిసి పిఎస్పీడీ హెచ్ఆర్ హెడ్ శ్యామ్ కిరణ్ కి సోమవారం మెమోరాండం ఇవ్వడం జరిగినది

## వీధి దీపాల కోసం డిప్యూటీ కమిషనర్‌ని కలిసిన

# టిఆర్ఎస్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ

■ **స్పందించిన జిహెచ్ఎంసి అధికారులు**



**కుత్బుల్లాపూర్ – ఏప్రిల్ 21:(నవభూమి ప్రతినిధి)** వీధి దీపాలు కోసం గతంలో వెలగడం లేదు అని ఫిర్యాదు చేసిన కొన్ని లైట్లు రిపేర్ చేసి మిగతావి కొత్త లైట్లు లేవని చెప్పడంతో ఈరోజు బిఆర్ఎస్ నాయకులు, మాజీ ఏరియా కమిటీ సభ్యులు గుబ్బల లక్ష్మీనారాయణ ఈరోజు ప్రజావాణిలో సర్కిల్ ఉప కమిషనర్ నరసింహ గారి సృష్టికి తీసుకపోగా, డిఇ రఘుపతి రెడ్డి గారితో మాట్లాడారు. ప్రస్తుతానికి లైట్లు లేవు అని చెప్పడంతో గుబ్బల లక్ష్మీనారాయణ గ్రేటర్ హైదరాబాద్ అసిస్టెంట్ కమిషనర్ శివకుమార్ నాయుడు గారితో మాట్లాడడంతో, గత కొంతకాలంగా షార్ట్ సర్క్యూట్ కారణంతో లైట్లు పనిచేయటం లేదని లైట్లు లేక కాలనీవాసులు ఇబ్బంది పడుతున్న విషయాన్ని వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. అనంతరం ఆ ఉన్నతాధికారి అత్యవసరంగా కొన్ని లైట్లు వెయ్యాలని స్థానిక అధికారులను ఆదేశించడం జరిగింది. వెనువెంటనే అత్యవసరంగా కొన్ని లైట్లు వేశారు. రానున్న రెండు మూడు రోజుల్లో మిగతా లైట్లు కూడా అందుబాటులోకి తీసుకొస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఐఏఎస్ అధికారి శివకుమార్ నాయుడుకి, కుత్బుల్లాపూర్ సర్కిల్ ఉప కమిషనర్ నరసింహ కి మరియు డిఈ రఘుపతి రెడ్డి కి వారి సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు అలాగే ఈ యొక్క కార్యక్రమానికి సహకరించిన కాలనీ మాజీ ప్రెసిడెంట్ బిఆర్ఎస్ నాయకులు ఆలూరీ వెంకట శేషయ్యకి, పీవీ భాస్కర్ రెడ్డి గారికి, శ్యామ్ గారికి, కాలనీ వైస్ ప్రెసిడెంట్ హరిబాబు యాదవ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ పూర్ణచంద్రగుప్త కి ప్రత్యేకంగా ధన్యవాదాలు.తెలిపారు.

# సర్వేనెంబర్ 354 లోని ప్రభుత్వ భూములను కాపాడండి

■ **సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్**



**కుత్బుల్లాపూర్ – ఏప్రిల్ 21:(నవభూమి ప్రతినిధి)** కుత్బుల్లాపూర్ మండల రెవెన్యూ అధికారి కార్యాలయంలో సిపిఐ ఆధ్వర్యంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ కరీముల్లా కి కుత్బుల్లాపూర్ లోని ప్రభుత్వ భూములనుకాపాడాలని వినతి పత్ర ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో గాజుల రామారం సర్వేనెంబర్ 307, 326, 342, 329లలో ఉన్న ప్రభుత్వ భూమిని కబ్జాదారులు కబ్జా చేయడం దాన్ని ఆపకపోవడం వల్ల మళ్ళీ ఒకసారి నేడు తాజాగా కబ్జాదారులు సర్వేనెంబర్ 354 లో ఉన్న 13 ఎకరాల ప్రభుత్వ భూమి చుట్టూ రేకుల షీట్లు వేసి కబ్జా చేశారని ఈ కబ్జాలపై ఇప్పటికీ అనేక కథనాలు వచ్చినప్పటికీ రెవెన్యూ అధికారులు వాటిపైన స్పందించకపోవడం దురదృష్టకరమని వెంటనే ఆ ప్రభుత్వ భూములను కాపాడాలని లేకపోతే వచ్చే వారం లోపు ఈ అంశం పైన జిల్లా కలెక్టర్ హైడ్రా కమిషనర్ కి సిపిఐ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేస్తామని అన్నారు.దీనిపై రెవెన్యూ ఇన్స్పెక్టర్ కరిముల్లా స్పందిస్తూ వారికి నోటీసులు పంపించామని అది ప్రభుత్వ భూమిని వారి దగ్గర ఏమైనా కాగితాలు ఉంటే తీసుకురమ్మని చెప్పామని కచ్చితంగా ప్రభుత్వ భూములను కాపాడుతామని సిపిఐ నాయకత్వానికి హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు జంబు, ప్రభాకర్, వెంకటేష్, ఆదిత్య,కార్తికులు పాల్గొన్నారు

# కూకట్‌పల్లిలో అక్రమాలపై ఎమ్మెల్యేకు యువ నేత సూటి ప్రశ్నలు

■ **నీటి దాహంతో జనాలు తల్లడిల్లుతుంటే, అక్రమ మోటార్లను సమర్థించడం తగదు**



**కూకట్‌పల్లి, ఏప్రిల్ 21, నవభూమి ప్రతినిధి :** కూకట్పల్లి నియోజకవర్గంలో పెరిగిపోతున్న అక్రమ మోటర్లు, అనధికార బిల్డింగ్‌లపై ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును ఉద్దేశించి యువ కాంగ్రెస్ నేత గాదె శివచౌదరి పలు ప్రశ్నలు సంధించారు. ప్రజలు తీవ్రంగా నీటి కొరతతో బాధపడుతుంటే, కొందరు జిహెచ్ఎంసి సరఫరా చేసే మంజీరా నీటిని అక్రమంగా మోటర్ల ద్వారా గుంజుకుంటున్నారని ఆరోపించారు. 10 శాతం మంది అక్రమ మోటర్లతో నీటిని ఎత్తుకుపోతే మిగతా 90 శాతం ప్రజలు ఎండల్లో నీటి కోసం తిరగటం న్యాయమా? అని ఎమ్మెల్యేను ఉద్దేశించి ప్రశ్నించారు. అక్రమంగా నిర్మిస్తున్న అపార్ట్‌మెంట్లకు పట్టపగలే మద్దతు పలకడం వెనుక మీవాళ్ల వాటా ఎంత అన్నారు. అక్రమ దారులకు మీరు వత్తాసు ఇవ్వడం ద్వారా రేపటి సమాజాన్ని చెడు దారిలో నడిపే ప్రమాదం పెరుగుతుంది. అక్రమాలు చేసే పది శాతం తెలివిగలవారికంటే, నైతికంగా జీవించే 90 శాతం మంది ప్రజలను పిచ్చివాళ్ళుగా చూస్తూ విస్మరించకండి అంటూ స్థానిక ఎమ్మెల్యేకు హితవు పలికారు. నిబంధనలు పాటించక నిర్మించిన నిర్మాణాలను జిహెచ్ఎంసి అధికారులు సీల్ చేయగా, వాటిని తిరిగి విడుదల చేయాలంటూ అధికారులను బెదిరించడం ఎంతవరకు సమంజసమని గాదె శివచౌదరి మండిపడ్డారు. ఒక ప్రజాప్రతినిధిగా తప్పు చేసిన వారిని మందలించాల్సిన బాధ్యత ఉండగా అటువంటి అధికారులను బెదిరించే ప్రయత్నం చేయడం ఏమిటని నిలదీశారు. అక్రమ మోటర్లను ప్రోత్సహించి 10 శాతం మందికి లాభం కలిగించి, 90 శాతం ప్రజలకు ఇబ్బందులు కలిగించడం ప్రజాసేవ కాదని స్పష్టం చేశారు. అక్రమాలకు అండగా నిలవడం, ప్రజలకు నష్టం చేయడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. ఇకనైనా ధర్మం, న్యాయం పక్షాన నిలవాలని ఎమ్మెల్యేను కోరారు

# అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి

**కుత్బుల్లాపూర్ – ఏప్రిల్ 21:(నవభూమి ప్రతినిధి)** కుత్బుల్లాపూర్లో నిజంట సర్కిల్ లో జరిగిన ప్రజావాణి కార్యక్రమం జరిగింది. గాజులు రామారంలోని మహదేవ్ పురంలో అక్రమాలను ఆరికట్టాలనీ స్థానికులు ఫిర్యాదు చేశారు.జగద్గిగుట్టలో రోడ్డు వేయాలని కోరారు.ప్రాగటూల్స్ లో సమస్యల ను పరిష్కారించాలనీ కోరారు. కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని పట్వారీ ఎన్క్లైవ్ లో రాఘువేంద్ర రెసిడెన్షియల్ అప్టామెంట్లో పెంట్ హజ్ లో జేతుర్ అనే వ్యక్తి పెంట్ కొనుగోలు చేయడంతో పాటు ఖాళీ స్థలంను కబ్జా చేసి, నిర్మాణం చేస్తున్నాడని అసోసియేషన్ సభ్యులు కమీషనర్ కు ఫిర్యాదు చేశారు.సుచిత్ర లో పార్కు తో పాటు, సన్మాన వాటికి చుట్టు ప్రహరి గోడలను నిర్మాణించాలనీ కోరారు.ప్రజావాణీలో డిప్యూటి కమీషనర్ తో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు



# లబ్ధిదారునికి ఎల్ఓసిని అందజేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 21:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ కు చెందిన తాటి శ్రీనివాస్ తాటి బాలనర్సయ్య అనారోగ్య పరిస్థితులతో పంజాగుట్ట నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వారికి మెరుగైన వైద్యచికిత్స నిమిత్తం మాజీ ఎమ్మెల్యే, కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 2,50,000/- ఎల్ఓసి అందజేశారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.ప్రవేట్ ఆసుపత్రిలకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రులలో కార్పొరేట్ వైద్యం అందుతుంది అన్నారు.. సీఎం సహాయానిధిపేద ప్రజలకు కొండంత అండగా మారిందాన్నారు. నియోజకవర్గ ప్రజలు సిఎంఆర్ఎఫ్, ఎల్వోసిలను సద్వినియోగం చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో నియోజవర్గ ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, మహిళా సంఘాలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు పాల్గొన్నారు

# ఉచిత మెడికల్ క్యాంపును ప్రారంభించిన, జగద్గిరిగుట్ట సిఐ నరసింహులు



**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 21:(నవభూమి ప్రతినిధి)** జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్లో శ్రీ ఎస్ పి ఆర్ చారిటబుల్ ట్రస్ట్ మరియు లలిత హాస్పిటల్ వారు సారథ్యంతో మెడికల్ క్యాంపు ని ఏర్పాటు చేసి , ఏర్పాట్లు పరిశీలించిన ఎస్ పి ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ సొంటిరెడ్డి పున్నారెడ్డి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రషీద్, మహేష్ గౌడ్ , మరలింగా, పవన్, వెంకట సాయి , రోహిత్ సాయి, స్వరూప్ ,మనోజ్ ,భాస్కర్, వంశీ, శ్రీకాంత్ ,తేజ పాల్గొన్నారు.

# భార్య శ్వేతతో విభేదాలు.- భర్త భైరవుని చెరువులో పడి మృతి


**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 21:(నవభూమి ప్రతినిధి)-** ఈరోజు ఉదయం 7 గంటలకు వెంకటేష్ (29) సంగారెడ్డి జి ల్లా హత్నురుకు బాచ్ ల్లిలోని భైరానీ సరస్సులో తన తల్లి సమక్షంలోమునిగిచనిపోయాడు.డీఆర్ఎఫ్ బృందం బాచుపల్లి పోలీసులు శోధించి, ప్రయత్నాల తర్వాత మృతదేహాన్ని బయటకు తీశారు. అతని తల్లి ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేశారు.



## ఆకృతి కన్స్ట్రక్షన్‌కి అనుకూలంగా

# కమిషనర్ ఉత్తర్వులపై చర్యలు తీసుకోవాలి

- ఆకుల సతీష్ టీమ్
- తపుడు రిపోర్ట్ పై మరోసారి , హైకోర్టును ఆశ్రయిస్తా..
- ప్రజావాణిలో అడిషనల్ కలెక్టర్‌కు ఫిర్యాదు
- ఎమ్మార్వో లేఖ ఆధారంగా ప్రైవేట్ బిల్డర్ ప్రభుత్వ స్థలం ఎలా కేటాయిస్తారు..









**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 21:(నవభూమి ప్రతినిధి)** బాచ్ పల్లి గ్రామంలో పెద్ద చెరువు కట్ట నానుకొని సర్వేనెంబర్ 453 నందు ఆకృతి కన్స్ట్రక్షన్ అప్రోచ్ రోడ్ లేకున్నా ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 454లో దాదాపు 300 గజాలు ఆక్రమించుకొని అప్రోచ్ రోడ్డుగా చూపించుకొని హెచ్ఎండిఏ అధికారులను మేనేజ్ చేసుకుని అక్రమ అనుమతులు పొందడమే కాకుండా, చెరువునాల ఆక్రమణ ప్రభుత్వ భూమి కబ్జాపై పలుమార్లు ఫిర్యాదు చేయగా ఆకృతి కన్స్ట్రక్షన్ బిల్డింగ్ నుంచి చెరువు కట్టమీద రోడ్డుకి రావడానికి 64 గజాలు కావాలని రెవెన్యూ అధికారులకి లెటర్ పెట్టడంపై స్థానిక ఎమ్మార్వో లెటర్ ఆధారంగా ప్రైవేటు బిల్డర్లకి ప్రభుత్వ భూమి ఏ విధంగా కేటాయిస్తారని అప్రోచ్ రోడ్ లేకుండా హెచ్ఎండి ఏ విధంగా అనుమతులు ఇచ్చారని హైకోర్టు ను ఆశ్రయించడం(%బ్రొ%:6783/2025)జరిగింది, హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం చర్యలు తీసుకోవాలని నిజాంపేట కమిషనర్ కి ఆదేశించగా నిజాంపేట్ కమిషనర్ కి గత నెల 26న హాజరై పూర్తి వివరాలు సమర్పించి, అప్రోచ్డ్ లేని ఆకృతి కన్స్ట్రక్షన్ పై చర్యలు తీసుకోవాలని పూర్తి ఆధారాలు సమర్పించిన, గతంలో రెవెన్యూ అధికారులను మేనేజ్ చేసిన విధంగానే ప్రస్తుత నిజాంపేట్ మున్సిపల్ కమిషనర్ కూడా అకృతీ కన్స్ట్రక్షన్పై చర్యలు తీసుకోకుండా , ఆకృతి కన్స్ట్రక్షన్ కి అనుకూలంగా స్పీకింగ్ ఆర్డర్ ఇవ్వడం పై ఈరోజు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో ఎమ్మార్వో మరియు నిజాంపేట్ కమిషనర్ పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ ఆకృతి కన్స్ట్రక్షన్ కి అనుకూలంగా నిజాంపేట్ కమిషనర్ కోర్టు ఉత్తర్వుల ప్రకారంచర్యలుతీసుకోకపోవడం కాకుండా చెరువు కట్టపై 100 ఫీట్ రోడ్డు ఉన్నదని 58 ఫీట్ల రోడ్డు మాత్రమే ప్రస్తాతము ఉన్నది) చెరువు కట్ట బఫర్ జోన్ 10 మీటర్లనే కట్టకి రెండు మీటర్లు మాత్రమే బఫర్ జోన్ ఉంటుంది అప్రోచ్ రోడ్ లేదు అని రోడ్డు కావాలని ఆకృతి కన్స్ట్రక్షన్ ఎమ్మార్వో కి లెటర్ పెట్టిన కూడా పరిగణలోకి తీసుకోకుండా ఆకృతి కన్స్ట్రక్షన్ కి అనుకూలంగా ఎలాంటి చర్యలు తీసుకోకుండా అంతా సవ్యంగా ఉన్నదన్నట్టుగా స్పీకింగ్ ఆర్డర్ ఇవ్వడం చూస్తూనే టిఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రధాన అనుచరుడు చెందిన ఆకృతి కన్స్ట్రక్షన్కు అధికారులు ఏ విధంగా దాసోహం అంటున్నారో అర్థమవుతుందని, క్షణమే ప్రభుత్వ భూమిలో ట్రేంచింగ్ కొట్టాలని మరియు అప్రోచ్రోడ్ లేని ఆకృతి కన్స్ట్రక్షన్ అనుమతులను తక్షణమే రద్దు చేయాలని ప్రభుత్వ భూమిని కాపాడలేని ఎమ్మార్వో ఆకృతి కన్స్ట్రక్షన్ కి అనుకూలంగా పనిచేస్తున్న మున్సిపల్ కమిషనర్ పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ప్రజావాణిలో అడిషనల్ కలెక్టర్ విజేందర్ రెడ్డి కి ఫిర్యాదు చేసి కోరడం జరిగింది,ఒకవేళ అధికారులు చర్యలు తీసుకోకుంటే మున్సిపల్ కమిషనర్ తప్పుడు రిపోర్టుపై హైకోర్టు ను మరొకసారి ఆశ్రయిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో అమలేశ్వరి, పీబి శ్రీనివాస్, ఎల్లస్వామి,రాములు,రాజు,మధు,భాస్కర్,శివ, చంద్రశేఖర్, చంద్రయ్య, శేఖర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# తాగునీటి సౌకర్యం కల్పించింది కాంగ్రెస్సే

- కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్



**కూకట్‌పల్లి, ఏప్రిల్ 21, (నవభూమి ప్రతినిధి) :** 10 సంవత్సరాలు అధికార పార్టీ శాసన సభ్యుడిగా పని చేసిన మాధవరం కృష్ణారావు నిన్నటిదాకా నాలాలు, పూడికతీత అంటూ నియోజవర్గంలో చేసిన రాజకీయాలు చెల్లుబాటు కాకపోవటంతో ఇప్పుడు కొత్తగా ఓటికుండ రాజకీయాలు మొదలు పెట్టాడని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హయంలో హైదరాబాద్ నగరానికి నీళ్ళ కరువు వచ్చిందని మళ్లీ ఖాళీ బిందెలతో క్యూలో నిల్చోవలసి వస్తుందని మొసలి కన్నీరు కార్చడం మొదలు పెట్టాడని విమర్శించారు. అసలు హైదరాబాద్ కు తాగునీటి సౌకర్యం కల్పించింది కాంగ్రెస్ పార్టీ అని మంజీరా నీరు, కృష్ణ నది నీటిని ఫేస్ 1, ఫేస్ టు, ఫేస్ త్రి ద్వారా, ప్రస్తుతం మనం తాగుతున్న గోదావరి నీళ్లు కాంగ్రెస్ హయాంలోనే పైప్ లైన్ ద్వారా ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి హైదరాబాద్ కు తరలించి నగర ప్రజల దాహార్తిని తీర్చింది అన్నారు. నగర ప్రజలను తాగు నీటి కోసం ఇబ్బందులు పెట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఏనాడు చూడలేదని రమేష్ పేర్కొన్నారు.కూకట్పల్లి నియోజకవర్గ ప్రజలకు తాగునీటిని అందించలేదంటూ ఎమ్మెల్యే కృష్ణారావు ఆరోపించడానికి కాంగ్రెస్ నాయకులు ఏ, బి బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, తూము వేణు అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్పారెడ్డి ఖండిస్తూ సోమవారం బాలనగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఓ ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా కృష్ణారావు శవ రాజకీయాలు చేసిన తరహాలో నీటి విషయంలో రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. మోటార్లు సీజ్ చేస్తున్నారని అధికారులను తప్పు తప్పు పట్టడంపై వారు స్పందించారు. ఎవరికి వారే మోటార్లు పెట్టి నీరు లాగేసుకుంటే చివరి కాలనీలకు ప్రజలకు అపార్ట్మెంట్లో పైనున్న వారికి నీళ్లు ఎలా వస్తాయని అనుకుంటున్నారని వారు ప్రశ్నించారు. కొద్ది మ%శీ%దే నీరు మొత్తం లాగేసుకుంటే మిగిలిన వారి పరిస్థితి ఏంటని వారు ధ్వజమెత్తారు ఏ ప్రభుత్వమైనా ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించాలని కోరుకుంటుందని, ఎవరిని ఇబ్బంది పెట్టాలని చూడదన్నారు. గత టిఆర్ఎస్ హయాంలో 10 ఏళ్లలో నియోజకవర్గంలో ఉన్న చెరువులన్నింటిని కృష్ణారావు, అతని అనుచరులు కబ్జాలు చేసి నీటి వనరులను ధ్వంసం చేశారని వారు విమర్శించారు. కృష్ణారావు అతని అనుచరులు కబ్జా చేసిన చెరువుల్లో సున్నం చెరువు బోయిన చెరువు మైసమ్మ చెరువు నల్లచెరువులు ఉన్నాయన్నారు. చెరువులో నాళాలు చెరువు శిఖరం ప్రాంతాలు కబ్జా చేసి అమ్ముకుని సొమ్ము చేసుకున్న సంస్కృతి టీఆర్ఎస్ దే అని వారు విమర్శించారు. కూకట్పల్లి నియోజకవర్గంలో నీటి వనరులను లేకుండా చేసిన చరిత్ర కృష్ణారావుది ఇలా చెరువులు మాయం కావడంతోనే నువ్వు గర్భ జలాలు అడుగంటి ప్రస్తుత%శీ% నీటి కొరత ఏర్పడిందన్నారు.మరోవైపు అక్రమ కట్టడాల విషయంలోనూ కృష్ణారావు అడ్డుపడడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. అధికారులు చట్టాన్ని అమలు చేస్తారని అయితే అనుమతులు గురించి అక్రమ కట్టడాలు అతను ఎలా సమర్థిస్తాడని ప్రశ్నించారు. అసలు టిఆర్ఎస్ హయాంలోనే లెక్కకు మిక్కిలి అక్రమ కట్టడాలు పుట్టుకొచ్చాయని వాటికి తాగునీరు డ్రైనేజీ విద్యుత్ సరఫరా చేయడమే ఇప్పుడు తలకు మించిన భారంగా తమకు తయారైందన్నారు. అన్నారు చట్టాన్ని దాటి చేసే ఏ పని అయినా తాము సహించబోమని కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. ఇప్పటికైనా కృష్ణారావు ఇలాంటి చిల్లర రాజకీయాలు మానుకోవాలని వారు సూచించారు

## భవానీ నగర్, అంబేద్కర్ నగర్లోని స్మశాన వాటిక పనులను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు సొంటి పున్నారెడ్డి

**కుత్బుల్లాపూర్ – ఏప్రిల్ 21:(నవభూమి ప్రతినిధి)** భవానినగర్ అంబేద్కర్ నగర్లో ఉన్న స్మశాన వాటికలో జరుగుతున్న పనులను చుట్టుపక్కల కాలనీల అసోసియేషన్ల అధ్యక్షులు, కమిటీ సభ్యులతో కలిసి పరిశీలించిన టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు శ్రీ సొంటిరెడ్డి పున్నారెడ్డి , అక్కడి పరిస్థితులను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పనులను వేగంగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అవసరమైన చర్యలు తీసుకొని, ప్రజలకు లభించే సౌకర్యాలను మెరుగుపరచేందుకు కృషి చేస్తామని పున్నారెడ్డి తెలిపారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని, పూర్తైన తరువాత స్మశాన వాటిక శుద్ధిగా, సమగ్రంగా ఉండేలా చూస్తామని హామీ ఇచ్చారు.

## బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

### బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత ఎర్రబెల్లి సతీష్ రావు





**కూకట్‌పల్లి, ఏప్రిల్ 21, (నవభూమి ప్రతినిధి) :** ఈ నెల 27న వరంగల్‌లో నిర్వహించనున్న బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత ఎర్రబెల్లి సతీష్ రావు పిలుపునిచ్చారు. కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మెడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు శంబిపూర్ రాజు ఆదేశాల మేరకు, మహిళా నాయకురాలు ప్రీతి ఆధ్వర్యంలో ఆల్వీన్ కాలనీ డివిజన్ ఎన్టీఆర్ నగర్ చాలిస్ మకాన్ ప్రాంతంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సతీష్ రావు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ నాయకుడు, బీఆర్ఎస్ అధినేత బాపు కేసీఆర్ ఆధ్వర్యంలో జరగనున్న ఈ భారీ సభకు అన్ని వర్గాల ప్రజలు తరలిరావాలని కోరారు. పార్టీ 20 ఏళ్ల రాజకీయ ప్రస్థానాన్ని పురస్కరించుకుని, ప్రజలకు చేసిపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ నిర్వహించనున్న ఈ సభ తెలంగాణ రాజకీయాల్లో మైలురాయిగా నిలవనుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళా బృందాలు పెద్దఎత్తున పాల్గొని సభ విజయవంతం చేయడానికి కృషి చేయాలని కోరారు.

## ఫౌండేషన్‌ను సందర్శించిన చైర్మన్ దంపతులు

**కల్లూరు, నవభూమి, ఏప్రిల్ 21:** స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ ఉయ్యూరి శ్రీ వ్యాల్, ఉయ్యూరి వెంకటేశ్వరి దంపతులు, కిరణ్ కుమారి (జిఎస్ టి సూపరింటెండెంట్ హైదరాబాద్) ఆదివారం కల్లూరు స్ఫూర్తి ఫౌండేషన్ ఆఫీస్ ను సందర్శించారు. ఈ సందర్భంగా కల్లూరు చుట్టుపక్కల పేద, ఉన్నత చదువులు చదువుతున్న ఎంతో మంది విద్యార్థిని విద్యార్థులకు అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని కొనియాడారు. సేవా గుణాన్ని మెచ్చుకొని కిరణ్ కుమారి స్ఫూర్తి ఫౌండేషన్ లో బాగంగా జల్ది సాత్విక కు క్రీడల్లో రాణించేందుకు ప్రోత్సాహ బహుమతిని శ్రీ వ్యాల్ దంపతులు, ఫౌండేషన్ ప్రతినిధి వరకా రామారావు ఆధ్వర్యంలో విద్యార్థికి అందజేశారు. బహుమతిని అందించిన ధాత కిరణ్ కుమారి కి, శ్రీవ్యాల్ కి, రామారావు కి సాత్విక తల్లీదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. అతి తక్కువ కాలంలో దాదాపు 40 మంది పేద విద్యార్థులకు ఆర్థిక సహాయాన్ని అందించటం చాలా గొప్ప విషయం అని కొనియాడారు. ఫౌండేషన్ చైర్మన్ శ్రీవ్యాల్ కి వాలంటీర్లు సన్మాన పత్రం అందించారు.

## చలివేంద్రం ప్రారంభించిన బాలానగర్ డీసీపీ కొల్లు సురేష్ కుమార్

- సామాజిక సేవలో సైబరాబాద్ పోలీసుల విశేష పాత్ర





**కూకట్‌పల్లి, ఏప్రిల్ 21, (నవభూమి ప్రతినిధి) :** నేర నివారణతో పాటు సామాజిక బాధ్యతలు నెరవేర్చడంలో సైబరాబాద్ పోలీసులు ముందుంటున్నారని బాలానగర్ డీసీపీ సురేష్ కుమార్ తెలిపారు. బాలానగర్ డివిజన్ పరిధిలోని నర్సాపూర్ చౌరస్తా వద్ద బాలానగర్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సోమవారం ఆయన బాలానగర్ ఏసీపీ హనుమంత రావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కొల్లు సురేష్ కుమార్ మాట్లాడుతూ, వేసవిలో ప్రజలకు తాగునీరు అందించేందుకు పోలీసులు చేపట్టిన ఈ కార్యక్రమం అభినందనీయం అన్నారు. సామాన్య ప్రజలు, పనులకోసం వస్తున్నవారికి నీళ్లు అందించడం ఒక రకమైన సమాజ సేవే అని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని సూచించారు. పోలీసులు చేసిన సేవలు, అవగాహన కార్యక్రమాలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ సీఐ నర్సింహారాజు, ట్రాఫిక్ సీఐ ఎన్. సురేష్, డీఐ నాగిరెడ్డి, ఎస్ఐ హాజీ మియా , స్థానికులు పాల్గొన్నారు

## పెండింగ్ భూసమస్యలకు భూభారతి ద్వారా సత్వర పరిష్కారం

- రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- కొత్త చట్టంతో 30 రోజుల్లోనే సక్సేషన్, మ్యుటేషన్
- ఇబ్రహీంపట్నంలో భూభారతిపై అవగాహన సదస్సు
- పాల్గొన్న మంత్రి పొంగులేటి, ఎంపీ చామల, ఎమ్మెల్యే మల్ రెడ్డి



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 21 (నవభూమి ప్రతినిధి):** సుదీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న భూసమస్యలకు భూభారతి ద్వారా పరిష్కారం దొరుకుతుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన తెలంగాణ భూభారతి (భూమి హక్కుల చట్టం –2025) పై స్థానిక శాస్త్ర గార్డెన్ లో సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో పాటు, భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, జిల్లా కలెక్టర్ సీ నారాయణరెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ధరణి సమయంలో భూముల సమస్యలు పరిష్కారం జరగక రైతులు కార్యాలయాల చుట్టూ తిరిగేవారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ కొత్త చట్టం భూ భారతి ద్వారా కార్యాలయాల చుట్టూ రైతులు తిరగాల్సిన అవసరం లేదని అన్నారు. ఈ చట్టంపై రైతులందరూ పూర్తిస్థాయిలో అవగాహన కల్పించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో ఆర్ఓఆర్ అప్డేషన్ చేసే అవకాశం లేదని, భూ భారతిలో అప్డేట్ చేసే అవకాశం ఉందని కల్పించినట్లు వివరించారు. మొఖా మీద ఉన్న రైతు తహసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకుంటే సవరణ చేసే అవకాశం ఉందన్నారు. అదే విధంగా సక్సెసన్ విషయంలో సైతం ధరణిలో ఆప్డేషన్ కు అవకాశం లేదని, భూభారతిలో చేసుకోవచ్చని చెప్పారు. సక్సేషన్, మ్యుటేషన్ కోసం దరఖాస్తుదారులు దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లో తహసిల్దారు విచారణ చేసి మ్యుటేషన్ చేయాలని, లేకపోతే 31వ రోజు ఆటోమేటిక్ గా మ్యుటేషన్ అవుతుందన్నారు. ఎంజాయ్ మెంట్ సర్వే విషయంలో గతంలో అసైన్మెంట్ భూములు వివాదాలు ఉంటే వాటికి ధరణిలో పరిష్కారం లేదని, భూ భారతిలో టైటిల్ ఫ్లో చార్ట్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, దాని ద్వారా మళ్ళీ సవరణ చేసి అసలు హక్కుదారులకు పట్టా ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేశారు. భూ భారతి చట్టం ద్వారా 90 శాతం రైతుల భూ సమస్యలను పరిష్కారం ఇక్కడే జరుగుతుందని, కేవలం 10 శాతం మాత్రం ఆర్డిఓ స్థాయిలో, కలెక్టర్ స్థాయిలో ఉంటాయని చెప్పారు. మొఖా మీద ఉన్న వారి పేర్లను ఖాతాలో ఎక్కించడం జరుగుతుందని, అన్ సైన్డ్ ఖాతాలు ఉంటే గతంలో ఉన్న పట్టా పాస్ బుక్ ఆధారంగా చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. రైతులు భూ భారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సదస్సులో అర్బన్ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ చల్లా నరసింహ రెడ్డి, రోడ్ల అభివృద్ధి సంస్థ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, రైతు కమిషన్ ఛైర్మన్, మాజీ ఎమ్మెల్యే కోదండ రెడ్డి, టీజీకాబ్ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, ఆర్డీవో అనంతరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ లు చిలుక మధుసూదన్ రెడ్డి, గుర్నాథ్ రెడ్డి, వైస్ చైర్మన్ లు భాస్కర చారి, కరుణాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈసి శేఖర్ గౌడ్, కొత్త కుర్మ సత్తయ్య, అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు









# హెచ్ఆర్డి విద్యార్థికి జాట్ సినిమాలో అవకాశం

## దర్శకుడు గోపీచంద్ మలినేని దర్శకత్వంలో చిత్రం

## బాలీవుడ్ నటుల సరసన నటించే చాన్స్





**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 21 (నవభూమి ప్రతినిధి):** తాజాగా విడుదలై హిట్ టాక్‌ను సొంతం చేసుకున్న జాట్ సినిమాలో శ్రీరాముడి పాత్రతో అలరించిన రణవీర్ ఇబ్రహీంపట్నం సమీపంలోని సీతారాంపేట్ లో ఉన్న హెచ్ఆర్డి స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ విద్యార్థి. ఈ పాత్ర కోసం దర్శకుడు గోపీచంద్ మలినేని ఆధ్వర్యంలో నిర్వహించిన ఆడిషన్లో వందలమంది విద్యార్థులు పాల్గొనగా, రణవీర్ మాత్రమే ఎంపికవడం విశేషం. రణవీర్ నటనతో పాటు తన డ్యాన్సింగ్ టాలెంట్‌తోనూ ప్రేక్షకులను మెప్పించాడు. బాలీవుడ్ నటులు సన్నీ డియోల్, రందీప్ హుడా, రెజీనాలతో కలిసి నటించే చాన్స్ లభించింది. ఈ విజయానికి ముఖ్య కారణంగా హెచ్ఆర్డి స్కూల్ ఆఫ్ ఎక్సలెన్ లో డ్యాన్స్ టీచర్‌గా పనిచేస్తున్న ప్రముఖ డ్యాన్స్ కొరియోగ్రాఫర్ సత్యా మాస్టర్ కృషి ఎంతో ఉంది. వారి శిక్షణ, ప్రోత్సాహం వల్లే తనలోని ప్రతిభను పూర్తిగా వెలికితీసి, సినిమా ప్రపంచంలో అడుగుపెట్టగలిగాడు. ఈ సందర్భంగా హెచ్ఆర్డి స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ యాజమాన్యం, టీచర్లు, విద్యార్థులు రణవీర్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు

# ఎలక్ట్రిక్ మీటర్ల దుర్వినియోగానికి పాల్పడ్డ నిందితుడి అరెస్ట్- రిమాండ్



**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 21:(నవభూమి ప్రతినిధి)** దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సర్వేనెంబర్ 454 , పల్లవి ఆశ్రమం దగ్గరలో సమీపంలోని ప్రభుత్వ భూమి వద్ద నమ్మదగిన సమాచారం మేరకు నిన్న మధ్యాహ్నం ఎలక్ట్రికల్ ఏఈ శ్రీ సాయి ఫిర్యాదు మేరకు ఎలక్ట్రికల్ సిబ్బంది పోలీస్ సిబ్బంది ఉమ్మడిగా జరిపిన దాడిలో నిందితుడు వేణుగోపాల్ కి చెందిన ఒక రూములో 30 ఎలక్ట్రిక్ మీటర్లు లభించినవి. అట్టి ఎలక్ట్రిక్ మీటర్లకు దాదాపు రెండు సంవత్సరాల నుంచి బిల్లులు చెల్లిస్తూ ఒకే రూమ్లో పెట్టుకోవడం జరిగింది. ఎలక్ట్రిక్ మీటర్లకు ఎటువంటి ఇంటి నెంబర్లు లేకుండా ఎటువంటి పర్మిషన్లు సరైనవి పొందుపరచకుండా రూమ్లో భద్రపరిచి నెల నెల బిల్లులు చెల్లిస్తున్నట్టు తెలిసింది.. ఎలక్ట్రిక్ మీటర్లను ప్రభుత్వ స్థలాలను అక్రమంగా ఆక్రమించి అట్టి మీటర్ల సహాయంతో రెగ్యులరైజేషన్ ప్రక్రియ చేసుకొనడంలో కుట్ర దాగి ఉన్నదని తెలిసి అట్టి మీటర్లను ఎలక్ట్రికల్ ఏఈ పోలీస్ సిబ్బందిదాడిచేసిస్వాధీనపరచుకొని ఎలక్ట్రికల్ ఏ ఈ వారు ఫిర్యాదు ఇవ్వడం జరిగింది.. ఈరోజు మధ్యాహ్నం నిందితుడు వేణుగోపాలు ను నమ్మదగిన సమాచారం మేరకు అదుపులోకి తీసుకొని విచారించడం జరిగినది. ప్రాథమిక విచారణలో ఎలక్ట్రికల్ సిబ్బంది ఇట్టి నేరంలో పాలుపంచుకున్నట్టు తెలిసింది నిందితుడిని కోర్టులో ప్రవేశపెట్టడం జరుగుతుంది. తదుపరి విచారణలో తెలిసిన విషయాల కి అనుగుణంగా దర్యాప్తు కొనసాగుతుందని తెలిపారు



# భగత్ సింగ్ నగర్ డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలి

**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 21:(నవభూమి ప్రతినిధి)** భగత్ నగర్ రోడ్డు -2,లో గత మూడునేలలుగా మురికినీరు రోడ్డు పై ప్రవాహం - పట్టించుకోని వాటర్ వర్క్స్ అధికారులు ప్రజావాణిలో జీఎం కు ఫిర్యాదు చేసిన అసోసియేషన్ సభ్యులు, వైఎస్ చైర్మన్ లక్ష్మా రెడ్డి ఆధ్వర్యంలో భగత్ నగర్ సంక్షేమ సంఘం సేక్రటరీ సంతోష్, ప్రవీణ్ తదితరులు కలిసి, డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని కోరారు. వారు మాట్లాడుతూ గత మూడు నేలలుగా డ్రైనేజీ పోంగిపోర్లుతుండడంతో రోడ్డు వెంబడి నడుస్తున్నప్పుడు దుర్గంధం వ్యాపించడం తో కాలనీ వాసులు పడుకోవాలంటే భయపడుతున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి డ్రైనేజీ సమస్య ను పరిష్కారించాలని అసోసియేషన్ సభ్యులు కోరారు



# కరెంట్ షాక్ ఇచ్చి భర్తను హతమార్చిన భార్య

## ■ ఆటో డ్రైవర్ ద్వారా బహిరంగమైన హత్య ఘటన ఆధారాలు





**కూకట్‌పల్లి, ఏప్రిల్ 21, నవభూమి ప్రతినిధి:** మానవత్వాన్ని మరిచిపోయేలా భార్య భర్తను హత్య చేసిన ఘటన కూకట్పల్లి పరిధిలోని మిత్రహిల్స్ ప్రాంతంలో చోటుచేసుకుంది. హత్య జరిగిన రెండు రోజుల తరువాత ఈ ఘటన కేపీహెచ్బీ పోలీసులకు ఆటో డ్రైవర్ ఇచ్చిన సమాచారం ఆధారంగా బయటపడింది. హత్యకు గల కారణాలు, మృతదేహాన్ని పాతిపెట్టిన విధానం తెలియడంతో ఈ కేసు స్థానికంగా సంచలనం సృష్టించింది. సోమవారం ఉదయం కేపీహెచ్బీ పోలీస్లను కలిసిన ఓ ఆటో డ్రైవర్, రెండు రోజుల క్రితం ఇద్దరు మహిళలు, ఒక వ్యక్తితో కలిసి తన ఆటోలో ఓ పెద్ద మూటను తీసుకెళ్లిన విషయాన్ని పోలీసులకు వివరించాడు. నిర్మానుష్య ప్రాంతంలో దిగిన తర్వాత, మూడవ దారిని ప్రశ్నించగా, వారు పొంతన లేని సమాధానాలు ఇచ్చారని, మూటలో శవమై ఉండవచ్చన్న అనుమానం కలిగిందని తెలిపాడు.
హత్య వెనుక అసలు కథ.. దీంతో పోలీసులు విచారణను వేగవంతం చేశారు. ఆటోలో ప్రయాణించిన వారిని గుర్తించి విచారించగా, అసలు కథ వెలుగులోకి వచ్చింది. మెదక్ జిల్లా పాపన్నపేటకు చెందిన సాయిలు, కవిత దంపతులు గత 15 ఏళ్లుగా విడిగా జీవిస్తున్నారు. ఇద్దరికీ ఎయిడ్స్ పాజిటివ్ రావడంతో పరస్పర విభేదాలు తలెత్తాయి. దీంతో ఇద్దరూ వేర్వేరుగా జీవిస్తున్నారు. ఇటీవలి కాలంలో కవిత, సాయిలు పనిచేస్తున్న చోటికి వెళ్లి ప్రేమను వలకబోసింది. అతను మేస్త్రికి ఇచ్చిన రూ. 24,000 అప్పు తీర్చి, అతన్ని తనతో పాటు తీసుకువచ్చింది. మిత్రహిల్స్‌లోని తన చెల్లెలు జ్యోతి, మరిది మల్లేష్ ఇంట్లో అతడిని ఉంచింది. కొన్ని రోజులు గడిచాక, అనుమానాస్పదంగా ఆమె సాయిలుకు కరెంట్ షాక్ ఇచ్చి హత్య చేసింది.

**మృతదేహాన్ని మూటకట్టి పాతివేత...** ఈ హత్యకు తన చెల్లెలు జ్యోతి, మరిది మల్లేష్ సహాయపడ్డారు. మృతదేహాన్ని గోనె సంచిలో కట్టి ఆటోలో మిత్రహిల్స్ పక్కనే ఉన్న నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్లి పాతిపెట్టారు. అనంతరం కవిత తన సొంతూరైన పాపన్నపేటకు వెళ్లి, భర్త కనిపించడంలేదని నటన సాగించింది. అయితే ఆటో డ్రైవర్ ఇచ్చిన సమాచారం కేసును తిరుగులేని ఆధారంగా మలిచింది. ఏసీపీ శ్రీనివాస్ రావు, కేపీహెచ్బీ సీఐ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మిత్రహిల్స్‌లో జ్యోతి, మల్లేష్ నివాసాన్ని తనిఖీ చేసి, తహసీల్దార్ సమక్షంలో పాతిపెట్టిన స్థలంలో తవ్వకాలు నిర్వహించి మృతదేహాన్ని వెలికితీశారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ప్రస్తుతం నిందితులైన కవిత, జ్యోతి, మల్లేష్‌లను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారణ కొనసాగిస్తున్నారు. పూర్తి వివరాలు ఇంకా వెలుగు చూడాల్సి ఉంది

# గుర్తు తెలియని వ్యక్తి మృతి

**సనత్ నగర్- ఏప్రిల్ 21:(నవభూమి ప్రతినిధి)** 40-50 సంవత్సరాల వయసు కలిగి ఉండి తేదీ 21రోజు ఉదయం 09:30 గంటల సమయం లో మోతినగర్ లొని స్నేహపురి కాలనీ కమాన్ దగ్గర శెటర్స్ ముందు కదలలేని స్థితి లో ఉండగా పోలీస్ వారికి డైల్ 100 కాల్ వచ్చింది పోలీస్ వారు వెళ్లే సరికి 108 సిబ్బంది అంబులెన్స్ లో పోలీస్ స్టేషన్ కు తీసుకొని రాగ వెంటనే పోలీస్ కాన్స్టేబుల్ను ఎస్కార్ట్ గా ఇచ్చి అతనిని గాంధీ హాస్పిటల్ కి తరలించారు. వ్యక్తి సోమవారం మధ్యాహ్నం 12:30గంటలకు చికిత్స పొందుతూ చనిపోయాడు. ఈ వ్యక్తి గురించి తెలిసిన వారు ఎవరైనా తెలిసి ఉంటే సనత్నగర్ పోలీసు స్టేషను వారికి తెలియ చేయాలనీ సేల్ పోన్ లో సంప్రదించాలని పోలీసులు :8331013246, 9440867106, 9490617132 కోరారు.



# పాపిరెడ్డి నగర్‌లో విచ్చలవిడిగా మంచినీటి వ్యాపారం

## కాలనీ అధ్యక్షుడు చంద్రారెడ్డి ఆధ్వర్యంలో స్థానికులతో కలిసి అధికారులకు ఫిర్యాదు

**కూకట్‌పల్లి, ఏప్రిల్ 21, నవభూమి ప్రతినిధి :** కూకట్ పల్లి డివిజన్‌లోని పాపిరెడ్డి నగర్‌లో గత ఆరు సంవత్సరాలుగా అనుమతులు లేకుండా మంచినీటి వ్యాపారం జరుగుతుందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వారివారి నివాస ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ల ద్వారా భూగర్భ జలాలను తోడి నీటిని అమ్ముకుంటూ వ్యాపారంగా మలచినట్టు వారు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు చంద్ర రెడ్డి ఆధ్వర్యంలో కాలనీవాసులు మున్సిపల్ కమిషనర్‌తో పాటు కూకట్ పల్లి మండల ఎమ్మార్వోకు ఫిర్యాదులు అందజేశారు. నీటి దుర్వినియోగంతో భూగర్భ జల మట్టాలు పడిపోతున్నాయని, తద్వారా బోర్లు ఎండిపోతూ ప్రజలు తాగునీటి కొరతతో అవస్థలు పడుతున్నారని వారు తెలిపారు. వాటర్ ప్లాంట్ నిర్వాహకులకు ఎన్నిసార్లు చెప్పినా వారు పట్టించుకోకుండా వ్యాపారాన్ని కొనసాగి స్తున్నార న్నారు. అధికారులు ఇప్పటికైనా జోక్యం చేసుకొని కఠిన చర్యలు తీసుకోవాలని, లేదంటే పాపిరెడ్డి నగర్‌లో నీటి సంక్షోభం తలెత్తడం ఖాయం అని కాలనీ అధ్యక్షుడు చంద్ర రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భగవంతు రెడ్డి, సొసైటీ సభ్యులు, మహిళలు, కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

